https://vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది..

పేజీలు : 9

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం / అక్టోబర్ 1 / 2022

https://vijayamdaily.com

# విద్య, వైద్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించడం కోసమే మనఊరు-మనబడి కార్యక్రమానికి శ్రీకారం
- రూ.18,600 కోట్లు కేటాయించి విద్యశాఖను బలోపేతం చేస్తున్నాం
- సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి
- కల్లూరు మండలం పోచారంలో పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎంపీ నామా, ఎమ్మెల్యే, కలెక్టర్






**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** విద్య, వైద్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఎంపీ కల్లూరు మండలం పోచారం గ్రామంలో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని జెడ్పి చైర్మన్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కలెక్టర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోరాడి సాధించుకున్న తెలంగాణ ఏర్పాటుతో అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. త్రాగు, సాగు నీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఇబ్బంది లేకుండా అందిస్తున్నామన్నారు. చదువు బాగుంటే, చదివిన పిల్లలు ఉన్నత స్థితిలో ఉంటే అట్టి గ్రామాలు బాగుంటాయన్నారు. విద్యా రంగానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 18600 కోట్లు కేటాయించి పెద్దఎత్తున విద్యపై ఖర్చు పెడుతుందన్నారు. ప్రభుత్వం ప్రతి జిల్లాలో వైద్య కళాశాలల ఏర్పాటుచేసిందని, మన రాష్ట్రం నుండే ఎక్కువ మంది డాక్టర్లు వస్తారని ఆయన తెలిపారు. మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలు అన్ని విధాలుగా బాగుచేసుకుంటున్నామన్నారు. రైతు పక్షపాతి తెలంగాణ ప్రభుత్వం అని,రైతు బంధు పెట్టి, ఇప్పటికి 60 వేల కోట్లు పంట పెట్టుబడి క్రింద రైతుల ఖాతాలకు జమచేసామన్నారు. 24 గంటల ఉచిత కరంట్ ఇచ్చేది భారత దేశంలో తెలంగాణ రాష్ట్రం ఒక్కటేనని ఆయన అన్నారు. అన్ని రంగాలు, అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ, విద్యతోనే అభివృద్ధి అని, విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- మిగతా 2లో



## తెలంగాణలో ప్రజలకు బాదలే మిగిలాయి

- రాష్ట్రం ఏర్పాటయ్యాక కల్వకుంట కుటుంబానికే లాభం
- రాష్ట్రంలో రాబందుల పాలన సాగుతుంది....
- ఎన్నికల సమయంలోనే ఎస్సీ ఎస్టీలు గుర్తుకొస్తారా
- సీఎం కేసీఆర్‌పై మండిపడిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాదవి

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ప్రజలకు మిగిల్చిందే కన్నీరని, నిరుపేద ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి ఆరోపించారు. ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా గోస బిజెపి భరోసా యాత్ర విజయవంతంగా సాగుతుందన్నారు. రాష్ట్రం సాధించుకున్నామని సంతోషం తప్ప ప్రజలకు బాధలే మిగిలాయని, తెలంగాణా వచ్చాక కల్వకుంట్ల కుటుంబం మాత్రమే లాభపడిందని హెద్దేవా చేశారు. అంబేద్కర్ రాజ్యాంగా న్ని మార్చేసి కల్వకుంట్ల రాజ్యాంగం తీసుకొస్తున్నా ఏ మంత్రి ఎమ్మెల్యే మాట్లాడరని ఆరోపించారు. కేసీఆర్ జాతీయా పార్టీ ప్రకటించటానకి దసరా ఎందుకు గుర్తొచ్చింది నీ స్టీరింగ్ ఎంఐఎం చేతులో ఉందికదా, ఆయన చెప్పినప్పుడే రావచ్చుగా, ముందే ఎందుకు కూతలేస్తున్నావో అర్థం

- మిగతా 2లో

## 8 మంది అంతర్ జిల్లా దొంగలు అరెస్ట్

- రెండు జిల్లో 28 చోరీ కేసుల్లో నిందితులు
- అదుపులోకి తీసుకున్న ఖమ్మంవన్ టౌన్, సీసీఎస్ పోలీసులు
- నిందుతుల నుండి 40 లక్షల విలువ చేసే బంగారం ,వెండి, చోరిసొత్తు రికవరీ..
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్..

**ఖమ్మం క్రైమ్, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** కొంతమంది వ్యక్తులు ముస్తఫానగర్ నివాస ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లుగా అందిన విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం ఉదయం సుమారు 9 గంటలకు ఖమ్మం వన్ టౌన్, సీసీఎస్ పోలీసులు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. శుక్రవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితులతో పాటు వారి

- మిగతా 2లో





## మహా నగరాలకు ధీటుగా ఖమ్మాన్ని అభివృద్ధి చేస్తాం

- ప్రజల సంక్షేమాభివద్దే ఏకైక లక్ష్యం
- అవకాశం వచ్చినప్పుడల్లా ఆశీర్వదించండి
- ఇంతకంటే రెంట్టింపు దశలో అభివృద్ధి చేసి చూపిస్తా
- మీ ఆశీర్వాదంతోనే ఇంత పెద్దోణ్ణి అయ్యాను
- మిమ్మల్ని మర్చిపోయేదే లేదు
- సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 28వ డివిజన్‌లో రూ. 45 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ

- మిగతా 2లో



## రైతు సంక్షేమమే... ప్రభుత్వ ధ్యేయం..

- టీఆర్ఎస్ హయాంలోనే సామాన్యులకు రాజకీయ పదవులు..
- మంత్రి పువ్వాడ సమక్షంలో నేలకొండపల్లి మార్కెట్ నూతన పాలక కమిటీ ప్రమాణ స్వీకారం
- అభినందనలు తెలిపిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా, ఎమ్మెల్యే కందాళ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్రంలోని రైతులను రాజులను చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నేలకొండపల్లి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ

- మిగతా 2లో

### తెలంగాణలో ప్రజలకు
# బాధలే మిగిల్చాయి

(మొదటి పేజీ తరువాయి)

కావడం లేదన్నారు. ఉప ఎన్నికల రాగానే దళిత బందు గిరిజన బందులు చెప్పడం కేసిఆర్ కి కొత్తకాదుని, అనేక దఫాలుగా ప్రజలను నిలువున మోసం చేసిన ఘనుడు ఆయన అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో రాబందుల పాలన సాగుతుందని, ఎన్నికల సమయంలోనే ఎస్సీ ఎస్టీలు గుర్తుకొస్తారా..? దళితబంధు, గిరిజన బంధు గుర్తుకు వస్తాయని ప్రశ్నించారు. 2018 ఎన్నికల మేనిఫెస్టో గుర్తుందా సీఎం కేసీఆర్..? గుర్తు లేకపోతే మళ్లొక్కసారి గుర్తు చేసుకో అని ప్రశ్నించారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేంద్రంతో సంబంధం లేకుండా నేనే తీసుకొస్తా అన్నాడు, ఓ బహిరంగ సభలో మాట్లాడిండూ మరీ సీఎం కేసీఆర్ ఎటు బోయిండని ఆరోపించారు. బిజెపి గురించి కిషన్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక అర్హత టిఆర్ఎస్ పార్టీకి లేదని విమ్మర్శించారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ సంబంధించిన నివేదిక రాష్ట్ర ప్రభుత్వం దగ్గరే ఉందని, బయ్యారానికి ఒక్క సారి మానటరింగ్ చేస్తున్నాడని తెలిపారు. టిఆర్ఎస్ జూట మాటలను నమ్మటానికి ఎవరు సిద్ధంగా లేరని ఆరోపించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ సూచన మేరకు ప్రజా గోషా బిజెపి భరోసా అనే కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో 100 మోటార్ సైకిల్ తో పర్యటన చేసి ప్రజల బాధలు తెలుసుకొని వారి యొక్క సమస్యల పరిష్కారానికి భరోసా కల్పిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా చేస్తామని, రాబోయే రోజుల్లో దేశంలో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కూడా నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ అవసరమని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు భారతీయ జనతా పార్టీకి స్వాగతం పలుకుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడవ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ గారు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గెంటేల విద్యాసాగర్ గారు, సీనియర్ నాయకులు రామారావు గారు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి విజయ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వెంకటనారాయణ యాదవ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దొడ్డ అరుణ, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అనంత్ ఉపేందర్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లారావు గౌడ్, ఖమ్మం వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డికొండ శ్యామ్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పృథ్వి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి బోయినపల్లి ప్రభాకర్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.

### మహా నగరాలకు దీటుగా
# ఖమ్మాన్ని అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అజయ్‌కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ నిధులతో డివిజన్ పరిధిలో సైడ్ డ్రైయిన్ల నిర్మాణంతో పాటు సీసీ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం 32వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ మొత్తం అవసరమైన చోట ప్రతి రోడ్డును సీసీ రోడ్లుగా మారుస్తామన్నారు. ఖమ్మం నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా నగరంలోని అన్ని డివిజన్లలో రహదారులు నిర్మించడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మహా నగరాలకు ధీటుగా ఖమ్మం నగరాన్ని అభివృద్ధి పర్చడంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో ప్రతి డివిజన్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు గాను సీసీ రోడ్స్, డ్రైయిన్ల నిర్మిస్తున్నట్లు మంత్రి అజయ్ తెలిపారు.

దాదాపు రూ.1000 కోట్ల పైచిలుకు నిధులతో ఖమ్మం నగరాభివృద్ధికి బాటలు వేసిన ఘనత సీఎం కేసీఆర్ సర్కారుకే దక్కుతుందని, మహా నగరాలకు దీటుగా ఖమ్మాన్ని ఆవిష్కరించాలనే ఏకైక లక్ష్యంతో అడిగిన వెంటనే నిధులను సీఎం కేసిఆర్ మంజూరు చేస్తున్నారని నగరపాలక సంస్థకు ఏటా రూ.100 కోట్లు కేటాయించిందని వాటితో అంతర్గత రహదారులు, నిరంతర మంచినీటి వసతి, ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్, వాడవాడలా సీసీ రోడ్లు, సైడు కాలువలు, జనాభా ప్రాతిపదికన కూరగాయల మార్కెట్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్టు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వివరించారు.

# 8 మంది అంతర్ జిల్లా దొంగలు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

వద్ద స్వాధీనం చేసుకున్న ఆభరణాలు, నగదు వివరాలను పోలీస్ కమిషనర్ వెల్లడించారు. నిందుతులు సూర్యపేట జిల్లా కాగిత రామచంద్రపురం గ్రామానికి చెందిన 1)నూకమళ్ళ నాగేంద్రబాబు, (2) పప్పుల రాజ్ కుమార్ ఏ పండు, అదే గ్రామానికి చెందిన స్నేహితులు (3) బాదే నాగేంద్రబాబు, (4) మండల అశోక్, (5) బాణాల ముత్యాలు, (6) చింతమల్ల వెంకన్న, (7) కులకులపల్లి మహేశ్ తో పాటు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన (8) తెలగమల్ల వెంకటేశ్వర్లు ఏ రవి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడిన నిందుతులు ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నేర ప్రవృత్తి ఎంచుకొని పలుచోట్ల దొంగతనాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. దొంగతనం చేసిన బంగారాన్ని కొన్న జ్ఞనేశ్వరి బంగారం దుకాణం గాందీచౌక్, ఖమ్మం కు చెందిన ఎలబోయిన కృష్ణ కూడా నిందితుడు. ఖమ్మం నగరంలో (27) సూర్యపేట జిల్లాలో (01) మొత్తం (28) ఇళ్ళలో బంగారం, వెండి ఆభరణాలు ఇతర వస్తువులు దొంగతనం చేసినట్లు పోలీసుల విచారణలో నిందుతులు వెల్లడించారని పోలీస్ కమిషనర్ తెలిపారు. దొంగలించిన డబ్బుతో ఏ1,ఏ2 నిందుతులు నూకమళ్ళ నాగేంద్రబాబు, పప్పుల రాజ్ కుమార్ ఏ పండు అనే వ్యక్తులు గోవా, విశాఖపట్నం ప్రాంతాలలో తిరుగుతూ.. విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారని తెలిపారు. ఏ1 నిందితుడు నూకమళ్ళ నాగేంద్రబాబు వృత్తిరీత్యా డ్రైవర్ కావడంతో ఖమ్మంలో ప్రముఖ వైద్యుడు వద్ద గత కొంతకాలం పనిచేస్తూ..తన సమీప బందువు అయిన పప్పుల రాజ్ కుమార్ ఏ పండుతో కలసి ఖమ్మం నగరంలోని ముస్తఫానగర్ లో ఓ ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం వుంటున్నారు. ఇటీవల డాక్టర్ వద్ద డ్రైవర్ ఉద్యోగం వదిలేసి బయట యాక్టింగ్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో తన స్నేహితులైన ఏడుగురుతో కలసి అప్పుడప్పుడు తన నివాసంలో మద్యం సేవించడం..జల్సా అవసరాల కోసం నేర ప్రవృత్తి ఎంచుకొని చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు. గత రెండేళ్ళలో ఖమ్మం వన్ టౌన్ (15)




ఖమ్మం ఖానాపురం హవేలి (10) ఖమ్మం టూ టౌన్ (02) సూర్యపేట జిల్లా అనంతగిరి పోలీసు స్టేషన్ పరిధిలో (01) మొత్తం 28 ఇళ్ళలో చోరీ చేశారని తెలిపారు. దోచుకున్న చోరీసొత్తును విక్రయించగా వచ్చిన సొమ్ముతో విలాసవంతమైన జీవితాన్ని గడిపేవారని తెలిపారు.

**స్వాధీనం చేసుకున్న చోరీసొత్తు**

నిందుతుల నుంచి 638 గ్రాముల బంగారు నగలు, 2 కేజీల వెండి, 10 ఎల్.ఇ.డి. టివీలు, 03 గ్యాస్ సిలెండర్లు, బంగారు, వెండి విలువ సుమారు రూ 40 లక్షల వరకు ఉంటుందన్నారు. బంగారం వెండి నగలను రికవరీ చేసినట్లు తెలిపారు. పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆదేశాల మేరకు నిందుతులను పట్టుకొని,చోరీ సోత్తు స్వాధీనం చేసుకున్న సీసీఎస్ ఏసీపీ టి. రవి, ఖమ్మం ఏసీపీ ఆంజనేయులు, సీసీఎస్ సీఐ ఎన్. మల్లయ్య స్వామి, పి. నవీన్ ,వన్ టౌన్ సిఐ చిట్టిబాబు, ఎస్ఐలు,పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# విద్య, వైద్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పెట్టిందని అన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం చేపట్టి, పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి పరుస్తున్నామన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన అన్నారు.

జిల్లా పరిషత్ నుండి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని



ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, మనిషి, సమాజ మార్పు చదువుతోనే అని, చదువే అన్నిటికీ పరిష్కారం అని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై దృష్టి పెట్టి, మంచి విద్యాబుద్ధులు అందించే విధంగా కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీలు చదువుకొనే పిల్లల స్కూళ్లను అప్ గ్రేడ్ చేసి, రెసిడెన్షియల్ స్కూళ్లుగా చేసుకున్నామన్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో మన రాష్ట్రంలో ఉన్నన్ని రెసిడెన్షియల్ స్కూళ్ళు లేవన్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లకు భవనాలు, సదుపాయాలు, సౌకర్యాలతో అన్ని విధాలుగా తీర్చి దిద్దుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని విషయాల్లో రోల్ మోడల్ గా ఉందని, విద్య విషయంలో కూడా రోల్ మోడల్ అవ్వాలని, ఇందుకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, అందరి సహకారంతో మంచి పాఠశాల భవనం నిర్మించుకున్నామన్నారు. సమాజంలో అన్ని ఉన్న విద్య లేకపోతే వెనుకబడిపోతామని, విద్యతోనే దేనినైనా జయించవచ్చని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమంతో మండలంలో 23 పాఠశాలలు బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. చెన్నూర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్న, రూ. 10.50 కోట్లతో కల్లూరులో 50 10 పడకల ఆసుపత్రి మంజూరు అయిందని అన్నారు. ఇకపై మెరుగైన వైద్యానికి ఖమ్మం , ప్రయివేటు ఆసుపత్రులకు పోవాల్సిన అవసరం లేదని, కల్లూరులోనే మంచి వైద్యం అందుతుందని ఆయన అన్నారు. చిన్న గ్రామంలో 40 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించుకున్నట్లు, 70 లక్షలతో అభివృద్ధి పనులు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి, రైతుబంధు, రైతు భీమా, ధాన్యం కొనుగోలు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, పాఠశాల గ్రామంలో ఉండగా, పిల్లలు ఎస్సి కాలనీ నుండి వస్తున్నట్లు, ఎంతో ఇబ్బందిగా ఉందని దృష్టికి తేగా, డిమాండ్ ఉన్న చోటుకు తరలింపుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అతి తక్కువ సమయంలోనే మంచి స్కూల్ భవనం కట్టుకొని ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీ, హెచ్ఎం, టీచర్లు శ్రద్ధ తీసుకొని పాఠశాలను అభివృద్ధి చేయాలని, నమోదులు పెంచాలని అన్నారు. నమోదులు పెరిగితే, మన ఊరు-మన బడి క్రింద నిధులతో అన్ని విధాల సౌకర్యాలు, సదుపాయాలు కల్పించుకోవచ్చని అన్నారు. పిల్లలు మంచిగా చదువుకొని, ఉన్నత స్థాయికి చేరాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఉమామహేశ్వరరావు, డిడిసిఎంఎస్ చైర్మన్ శేషగిరిరావు, రైతు బంధు జిల్లా కన్వీనర్ ఎన్. వేంకటేశ్వర రావు, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, ఇ ఇ నాగశేషు, పంచాయితీరాజ్ ఇ.ఇ చంద్రమౌళి, ఆర్.డి.ఓ సూర్యనారాయణ, జడ్పీటీసీసభ్యులు కట్టా అజయ్ కుమార్, రై సా సా నాయకులు పసుమర్తి చందర్రావు, ఎం.పి.పి లక్కినేని రఘు, డిసిసీబీఐ డైరక్టర్ బోగోలు లక్ష్మజావు, గ్రామ సర్పంచ్ ఎన్ అన్నపూర్ణ, సొసైటీ చైర్మన్ నరవ్వనేను అంజయ్య ఎంపిపి రఘు, జెడ్పిటిసిఅంజయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# రైతు సంక్షేమమే... ప్రభుత్వ ధ్యేయం..

**(మొదటి పేజీ తరువాయి)**
ప్రమాణ స్వీకారోత్సవంకు ముఖ్య అతిథిగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై ప్రారంభించారు. ముందుగా మంత్రి పువ్వాడ సమక్షంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నంబూరి శాంత, వైస్ చైర్మన్ కొత్తా రాంరెడ్డి, డైరెక్టర్ లతో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. భూమిని నమ్ముకొని జీవించే రైతులకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని చెప్పారు.
టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగానికి



24గంటల కరెంట్ సరఫరా చేస్తోందని అన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత భారీ సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేశారని ఆయన గుర్తు చేశారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పీడీ యాక్టు తీసుకువచ్చామన్నారు. అదే విధంగా దేశంలోనే ఎక్కడ లేని విధంగా రైతుబంధు, రైతు బీమా పథకాలు అమలు చేస్తోందని మంత్రి అన్నారు. రైతు బీమాతో ఆయా కుటుంబాలను ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో అక్కడి రైతులకు ఇలాంటి సంక్షేమ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు.
రాష్ట్రంలో అధిక వడ్లు పండించే మండలం నేలకొండపల్లి అని అన్నారు. ఇక్కడ వడ్లకు మంచి డిమాండ్ ఉందన్నారు.
రైతులు వ్యవసాయం మొదలు పెట్టిన నాటి నుండి దిగుబడి వచ్చి పంటకు మంచి మద్దతు ధర ఇచ్చి, రైతులు తమ పంటలు అమ్ముకునే వరకు ప్రతి దశలో రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండి నడిపిస్తుందన్నారు. నూతన పాలకవర్గం కు మరో మారు అభినందనలు తెలియజేశారు.



**నూతన పాలకమండలి కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ నామ.**
పాలేరు నియోజకవర్గం, నేలకొండపల్లి లో శుక్రవారం నాడు జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి ప్రమాణస్వీకార కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో కలసి టీ.ఆర్.ఎస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించారు అలానే నూతన పాలకమండలి చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యులను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు సేవలు అందించాలని కోరారు

**ఎమ్మెల్యే కందాళకి ఘన స్వాగతం పలికిన టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు...**
నేలకొండపల్లి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం చైర్మన్,వైస్ చైర్మన్, డైరెక్టర్ లతో శుక్రవారం ప్రమాణ, పదవీ బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరావు,ఎమ్మెల్సీ తాత మధుసూదన్,మేయర్ పునుకోల్లు నీరజ,డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం,డీసీఎంఎస్ రాయల



శేషగిరిరావు,రైతుబంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరావు ఈసందర్భంగా నూతనంగా పాలక సభ్యులు గా ఎన్నుకోబడిన వారితో ప్రమాణం స్వీకారం చేయించి,మార్కెట్ కమిటీ అభివృద్ధి కొరకు, రైతులకు మేలు చేకూరేలా అందరూ కృషి చేయాలని కోరడం జరిగింది. . ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరకుల నాగభూషణం, జడ్పీ వైస్ చైర్మన్ ధనలక్ష్మి, ఖమ్మం మేయర్ నీరజ, డీసియంయస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపీపీ వజ్యా రమ్య, బానోతు శ్రీనివాస్ నాయక్, బోడా మంగిలాల్, ఆత్మకమిటీ చైర్మన్ రామసహాయం బాలక్రిష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు సహా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు, నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జులు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్ధంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365

# హట్యతండాకు సర్వీస్ రోడ్డు ఇవ్వాలని మొన్న జాతీయ రహదారిపై గిరిజనుల రాస్తారోకో

- స్పందించిన ఎమ్మెల్యే.. సంఘటనకు వెళ్ళి పరిశీలన
- నిర్మాణం చేయిస్తామని హామి

**కూసుమంచి, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** హట్యతండాకు సర్వీస్ రోడ్డు ఇవ్వాలని గిరిజనులు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మల్లయిగూడెం గ్రామపంచాయతీ హట్యతండాకు చెందిన గిరిజన ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవలే రెండురోజుల క్రితం నేషనల్ హైవే పై గిరిజనులు రాస్తారోకో నిర్వహించారు.





కూసుమంచి మండలంలోని హట్యతండా నుంచి హైవే సర్వీస్ రోడ్డు కి దారి ఇవ్వకపోవడంతో పది గ్రామాలకు చెందిన ప్రజలందరు పది కిలోమీటర్ల దూరం చుట్టు తిరిగి రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే రోడ్డు మార్గంలో రాజు తండా, ఒంటి గుడిసె తండా, తుమ్మలతండా, గొరిలిపాడు తండా, చాంప్ల తండా, గ్రామాల ప్రజలు ప్రయాణించాల్సి ఉంటుందని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని, నడుచుకుంటా వెళ్లే పాలేరు గ్రామం ఇప్పుడు పది కిలోమీటర్ల దూరం వెళ్తేనే పాలేరు వచ్చే పరిస్థితి అయ్యిందని అన్నారు.

గతంలో అనేక సార్లు అధికారులకు చెప్పినప్పటికి పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. ఎలాంటి దారి లేకపోవడం వల్ల తండాకు అత్యవసరం అంబులెన్స్ కూడా రాని పరిస్థితి ఉందని, రైతులు పండించిన వరి ధాన్యం, పాలేరు ఐకెపి కి తరలించాలంటే కూడా జుజ్జాలరావు పేట నుంచి తిరిగి రావాల్సి వస్తుందని, అలా తిరిగి రావాలంటే 10 కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తుందన్నారు. ఈ లింకు రోడ్డు ఇస్తే తండవాసులు ఐకెపి కి వెళ్లాలంటే మూడు కిలోమీటర్ల వెళ్ళిపోవచ్చని, 108 వాహనాలు కూడా త్వరగా చేరుకుంటాయని అన్నారు. ఆర్ అండ్ బీ అధికారులు, నేషనల్ హైవే అధికారులు గమనించి రైతులకు మేలు చేయాలని కోరారు. . ఆర్ అండ్ బి శాఖ అధికారులు గమనించి ఫీల్డ్ ని చూడవలసిందిగా కోరారు.

**ఆ ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కందాళ**

హత్య తండా గ్రామ గిరిజన ప్రజలు నేషనల్ హైవే వద్ద హట్యతండాకు సర్వీస్ రోడ్డు ఇవ్వాలని గిరిజనులు డిమాండ్ మేరకు స్పందించిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు గ్రామస్తులతో మాట్లాడారు వారి సమస్యలను తెలుసుకున్నారు అనంతరం నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని కోరారు ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని గిరిజనులకు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి హామీ ఇచ్చారు దీంతో గిరిజనులు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కూసుమంచి మండలం ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, పాలేరు ఆత్మ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి,కూసుమంచి మండలం జడ్పిటిసి ఇంటూరి బేబీ,మాజీ మండల అధ్యక్షులు చాట్ల పరశురాంమ్, మల్లాయిగూడెం సర్పంచ్ బాదావత్ బీబ్లీ, రవి, వివిధ నాయకులు సర్పంచులు, గ్రామ నాయకులు, గ్రామ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

# కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించండి

- వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీలసు ఉన్నాధికారులకు అదేశించిన డీజీపీ

**ఖమ్మం క్రైమ్, సెప్టెంబర్ 25(విజయంన్యూస్):** కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తున్నాయని రాష్ట్ర డీజీపీ యం. మహేందర్ రెడ్డి అన్నారు. నేర సమీక్ష సమావేశంలో హ్యూమన్ రిసోర్సు మేనేజ్‌మెంట్ సిస్టం ఎంట్రీ, పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులు, ఫంక్షనల్ వర్టికల్స్, తదితర అంశాలు శుక్రవారం డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం నుండి పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. సమీక్ష సమావేశం డీజీపీ మాట్లాడుతూ ...ఫోక్సో, ఎస్సీ ఎస్టీ సంబంధించిన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి నిందితులకు శిక్ష పడేలా చేయడంలో మెరుగైన ఫలితాలు వచ్చాయని అన్నారు. నేరస్థులు తప్పించుకోకుండా ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షించడంతో శిక్షల శాతం గణనీయంగా పెరిగిందన్నారు. పోలీస్ సిబ్బంది సమయం వృధా చేసుకోకుండా విధులకు అంతరాయం కలగకుండా పోలీసు సిబ్బంది తమకు సంబంధించిన అన్ని రకాల వివరాలను హెచ్ఆర్ఎంసీసీ లో





ఎప్పటికప్పుడు అప్డేట్ చేయడం ద్వారా ఉద్యోగ సర్వీసు సంబంధిత పూర్తి సమాచారం పదోన్నతులు, ఇంక్రిమెంట్లు, సెలవులు, పనిష్మెంట్లు, జీతభత్యాలు, బదిలీలు, పోస్టింగ్, రిపోర్టింగ్,ఫిర్యాదులు,శిక్షణలు, పతాకాలు, రివార్డులు, అవార్డులు వంటి వివరాలు ఆన్‌లైన్‌లో చూసుకునే పరిస్థితి తీసుకురావాలని సూచించారు. వృత్తి పరమైన సామర్థ్యాన్ని పెంపొందించేందుకై అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టికల్స్ విధానంలో కేసుల దర్యాప్తులో మెరుగైన ఫలితాలు రావడంతో పాటు నేరస్తులకు సకాలంలో శిక్షపడుతున్నాయని అన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ శబరిష్, AR అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు రామోజీ రమేష్, వెంకటస్వామి, అంజనేయులు, రహెమాన్, ప్రసన్న కుమార్, వెంకటస్వామి, బాబురావు పాల్గొన్నారు.

# అపరిచితుల పట్ల అప్రమత్తంగా వుండాలి

- నేరాల నియంత్రణ,ప్రజల భద్రతకు భరోసా కల్పించడం కోసమే కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ : టౌన్ ఏసీపీ అంజనేయులు

**ఖమ్మంక్రైమ్, సెప్టెబర్ 30(విజయంన్యూస్):** అపరిచితుల పట్ల అప్రమత్తంగా వుండాలని ఖమ్మం టౌన్ ఏసీపీ అంజనేయులు అన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆదేశాల మేరకు ఈరోజు





ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంపింగ్ వెల్ రోడ్డు పెద్దమ్మ తల్లి పరిసర ప్రాంతాలలో టౌన్ ఏసిపి అంజనేయులు ఆద్వర్యంలో యాభై మంది పోలీసులతో సాయంత్రం నుండి "కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్" నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ...నగరంలో ఎటువంటి అసాంఘిక శక్తులకు అవకాశం లేకుండా స్ధానిక సమస్యలు నేరుగా తెలుసునేందుకు కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల భద్రతకు భరోసా కల్పించడం కోసం నిర్వహిస్తున్న తనిఖీలకు ప్రజలు పూర్తిస్థాయిలో మద్ధతు ఇస్తున్నారని తెలిపారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తత అవసరమని అన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తునట్లుయితె స్థానిక పోలీసులకు కాని డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, ఇంటిని అద్దెకు ఇచ్చేటప్పుడు వారి చిరునామా, ఆధార్ కార్డులు చూసిన తరువాతనే ఇంటిని అద్దెకు ఇవ్వాలని స్ధానికులకు వివరించారు. ఆధే విధంగా నేరాల నియంత్రణ కోరకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో స్థానికంగా సి.సి కేమెరాల ఏర్పాటు చేసుకోవాల్సిన అవససరం వుందని తెలిపారు. ఇలాంటి అకస్మిక తనీఖీల్లో నేరస్థులను గుర్తించడంతో పాటు నేరాలను నియంత్రించేందుకు దోహద పడుతుందన్నారు. నేరాల నియంత్రణ కోరకు నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు, బ్లూకోల్ట్స్ సిబ్బంది ఆయా ప్రాంతల స్థితిగతు లపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవడంతో పాటు పాత నేరస్థుల సమాచారాన్ని సేకరించడం చేస్తారని తెలిపారు. తనిఖీలలో అనుమానిత వ్యక్తుల వివరాలు, గుర్తింపు కార్డ్, అధార్ కార్ధ పరిశీలించారు. సరియైన పత్రాలు లేని 28 ద్విచక్ర వాహనాలను, 01 కారు,01 ఆటో,124 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో సిఐలు సర్వయ్య, చిట్టిబాబు , రామకృష్ణ, SIలు పాల్గొన్నారు.



# ఘనంగా దేవి నవరాత్రుల ఉత్సవాలు

- హాజరై పూజలు చేసి మంత్రి పువ్వాడ అజయ్

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనం ఇస్తూ భక్తులకు అశిసులు అందిస్తుస్తున్నరు. ఖమ్మం నగరంలో 7వ డివిజన్ టేకులపల్లి ఆలయం నందు కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, అనంతరం ఆయా కమిటి అధ్వర్యంలో ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మేయర్ పునుకొల్లు నీరజ తో కలిసి మంత్రి పువ్వాడ ప్రారంభించారు.

# 120 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిన మణుగూరు

- ఏరియా జియం వెంకటేశ్వర్ రెడ్డి...

**మణుగూరు సెప్టెంబర్ 30( విజయం న్యూస్) :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా సెప్టెంబర్ మాసానికి 120 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఏప్రిల్ మాసం నుంచి ఇప్పటివరకు వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తికి కొంత ఆటంకం ఏర్పడినప్పటికీ ఇప్పటివరకు 102 శాతం ఉత్పత్తి




సాధించడం జరిగిందన్నారు. 75% ఓబిని వెలికి తీయడం జరిగింది అన్నారు. రైల్వే ట్రాక్స్ లారీలు ద్వారా ఈ నెలలో 10 లక్షల టన్నుల ను రవాణా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 2021 22 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ 26, 607 కోట్లు ఆదాయాన్ని సంపాదించగా అందులో నికర లాభం రూ 1227 కోట్లు వచ్చిందన్నారు. ఈ నికర లాభం నుండి కార్మికులకు 30% లాభాల వాటాను సీఎం కేసీఆర్ ప్రకటించారు అన్నారు. రూ 368 కోట్లను 44 వేల మంది కార్మికులకు నేడు చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు. సింగరేణి పురోభివృద్ధికి సింగరేణియులంతా సమిష్టిగా శ్రమించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో సింగరేణి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎల్ హెచ్పీఎస్ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా స్వాతి

**ఖమ్మం, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** తెలంగాణ లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపకులు భూక్య సంజయ్ నాయక్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా మహిళ అధ్యక్షులు గా ధరావత్ స్వాతిని, నిమాయక పత్రం అందించడం జరిగింది



ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం మండలం అధ్యక్షుడు బానోతు దశరధ నాయక్ కారేపల్లి మండల అధ్యక్షుడు మత్రు నాయక్ కారేపల్లి మండల ఉపాధ్యక్షుడు బానోతు రమేష్ నాయక్, భూక్యా కిషన్ నాయక్ భూక్య విజయ్ తదితరులు పాల్గొన్నారు



## గర్భిణీ స్త్రీలకు ఘనంగా సీమంతం...

- మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి : ఎంపీపీ

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** మండలంలో మంగళగూడెం గ్రామంలో ఐసీడీసీస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతం, చిన్నారులకు పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రూరల్ బెల్లం ఉమ, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ హాజరై మాట్లాడారు. గర్భణీలు పౌష్టికాహారం తీసుకుంటే బిడ్డ ఆరోగ్యంగా పెరుతుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. తెరాస మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, సర్పంచ్ యండపల్లి రాధిక, ఉపసర్పంచ్ గంధం ఉపేందర్, విజయడైరీ చైర్మన్ భోజఎడ్ల వెంకటయ్య, సీడీపీఓ సరస్వతి తదితరులు పాల్గొన్నా రు.

## ఎస్ఐ స్రవంతిరెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- ఏసీపీ బస్వారెడ్డికి వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** నేలకొండపల్లి ఎస్ఐ స్రవంతి రెడ్డిపై ఎస్సీ, ఎ స్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ రూరల్ ఏసీపీ బస్వారెడ్డికి ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం వినతిప్రతం అందజేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ... నేలకొండపల్లి ఎస్ఐ స్రవంతిరెడ్డి ఈనెల 11వ తేదీన దళిత కాలనీలో వినాయక నిమజ్జానం చేసుకుంటుండగా దళితులను ఇష్టానుసారం బూతులు తిట్టారని ఆరోపించారు. ఎస్ఐపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ దళితులను పేరు పెట్టి తిట్టిన విషయం సోషల్ మీడియాలో బహిర్గతమయ్యాయని పేర్కొన్నారు. ఈ వీడియోలను చూసిన ఎస్ఐ తనపై కేసు అవుతుదని గమనించి పదిమంది దళితులపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ఇదే విషయమై కూసుమంచి సీఐ వద్దకు వెళ్లి ఎస్ఐపై కేసు నమోదు చేయాలని కోరగా ఆయన స్పందించ లేదని తెలిపారు. ఎస్ఐ స్రవంతిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏసీపీ బస్వారెడ్డికి వినతపత్రం అందజేశారు. ఏపూరి వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు, తురుగంటి ఆంజయ్య, నూకల నాగేశ్వరరావు, కందుల బాబు, కొలికపొంగు వెంకటరావు, కొమ్ము రోశయ్య తదితరులు ఉన్నారు.

## శరవేగంగా సాగుతున్న ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాట్లు

- ఖమ్మం లకారంలో 40 అడుగుల భారీ విగ్రహం
- మంత్రి పువ్వాడ ప్రత్యేక కృషితో భారీగా సాగుతున్న సన్నాహాలు

**ఖమ్మం నగరం, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** ఖమ్మం నగరంలోని లకారం చెరువు తీగల వంతెన మధ్య భాగంలో పూర్వ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నటరత్న విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు కృష్ణావతార విగ్రహం ఆవిష్కృతం కానుంది. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక కృషితో ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 40 అడుగుల విగ్రహాన్ని రూ.3 కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా తయారు చేయిస్తున్నారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ విగ్రహం పునాది పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ



విగ్రహాన్ని జూనియర్ ఎన్టీఆర్ అతి త్వరలోనే ప్రారంభించనున్నారు. ఇప్పటికే విగ్రహం ఏర్పాటు పనులు తుదిదశకు చేరుకున్నాయి.

# కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ..

- నియోజకవర్గ పరిధిలో 116 చెక్కులకు గాను రూ.1.16 కోట్లు.. నేటి వరకు 7451 చెక్కులకు గాను రూ.69.57 కోట్లు పంపిణి..
- రూ.50వేల నుండి రూ.లక్ష వరకు ఇవ్వడం కేసీఆర్ కే సాధ్యం..
- రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు..
- కల్యాణలక్ష్మీ చెక్కులు స్వయంగా పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పంపిణీ చేశారు.ఖమ్మం వీడీవోస్ కాలనీ లోని క్యాంపు కార్యాలయం నందు ఖమ్మం నియోజకవర్గ పరిధిలో మంజూరైన 54-కార్పొరేషన్, 62-రఘునాథపాలెం మండలం మొత్తం 116 చెక్కులకు గాను రూ.1.16 కోట్ల విలువైన చెక్కులను మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి మంత్రి పువ్వాడ స్వయంగా పంపిణీ చేశారు. నేటి వరకు ఈ పథకం ద్వారా 7451 చెక్కులకు గాను రూ.69.57 కోట్ల రూపాయలను ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి కేసీఅర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు ఈ పథకాలు వరంలా మారాయన్నారు.సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి ఒక్క పథకం నేరుగా పేదల ఇంటికి చేరుతున్నాయని మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చెక్కలను స్వయంగా లబ్దిదారులకే అందిస్తున్నారని వివరించారు. ఒక్క నియోజకవర్గం లోనే దాదాపు 70 కోట్ల రూపాయలు ఒక్క పథకానికి ఇవ్వడం దేశంలో ఎక్కడైనా ఉందా.. అని ప్రశ్నించారు. సంక్షేమం పట్ల నిబద్ధత, తపన ఉన్న నాయకుడు కేసీఅర్ మాత్రమే అన్నారు.పేదలకు అందిస్తున్న అనేక పథకాలు అయిన ఆసరా పింఛన్ రైతుల కొరకు రైతుబంధు, రైతు భీమా 24 గంటల కరెంటు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఎన్నో సంక్షేమ పథకాలు ఎన్నడు ఆగలేదని, కొవిడ్ లాంటి విపత్కరమైన్ పరిస్థితులలో కూడా నిర్విరామంగా కొనసాగించడం



జరిగిందన్నారు. గతంలో ఆడపిల్ల పెళ్లి చేయాలంటే పెద్ద వ్యాపారస్తుల వద్ద అప్పు చేసి పెళ్లి చేయాల్సిన పరిస్థితి ఉండేదని, కాని నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక గౌరవ కేసీఆర్ గారి దూరదృష్టితో ఆలోచించి ఎస్సీ ఎస్టీ ,బిసి, మైనార్టీ ఆడపిల్లలకు అన్ని వర్గాల ప్రజలకు అన్నగా, మేనమామగా, ఇంటి పెద్దగా అండగా ఉంటానని కల్యాణలక్ష్మి రూపంలో మొదటి సారి రూ.50వేల నుంచి, రూ.75 వేలకు పెంచి నేడు లక్ష నూట పదహారు రూపాయలు అందజేసి ఇవ్వడం ఆడపడుచు అండగా పెద్దన్నగా నిలిచారన్నారు. పెళ్లి సమయంలో ఒక వేళ అప్పు చేసిన అప్పులు తీర్చే ధైర్యం తల్లిదండ్రులకు ఇచ్చి అండగా నిలిచిన నాయకుడు కెసిఆర్ అని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాది ముభారాక్ రూపంలో వారిని ఆదుకుంటున్నామన్నారు. రైతు కోసం రైతు బంధు, రైతు బీమా, రైతు కోసం రైతు వేదిక లు నిర్మాణం చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరు సంతోషంగా సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని సీఎం కేసీఅర్ కోరిక అని తెలిపారు. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.

# అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఏదులాపురం గ్రామంలో ఆదర్శ



యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద (ఏఐకేఎస్) మండల అధ్యక్షుడు శంకరయ్య-లలితమ్మ దంపతులు, సిపిఐ నాయకుల సహకారంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి దండి సురేష్- రాజేశ్వరి దంపతులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...6 సంవత్సరాలుగా ప్రశాంత వాతావరణంలో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా దుర్గామాత నవ రాత్రులు నిర్వహిస్తుండటం అభినందనీయం అన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన ఏర్పాట్లను జరిగేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కరరావు, సిపిఐ గ్రామ కార్యదర్శి రామిడి రమేష్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెన్నం భాస్కరరావు, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఘనపారపు ఉపేందర్, మండల కార్యదర్శి వెంపటి రాము, యువజన నాయకులు దండి రమేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

# భారీ యంత్రాల ఆపరేటర్లకు తగిన విశ్రాంతి అవసరం

- పదవీ విరమణ కార్మికుల సన్మాన సభలో పీకే ఓసి ప్రాజెక్ట్ మేనేజర్ మాలోత్ రాముడు.

**మణుగూరు రూరల్ సెప్టెంబర్ 30 (విజయం న్యూస్):** భారీ యంత్రాలు నడిపే ఆపరేటర్లకు మరియు డ్రైవర్లకు తగిన విశ్రాంతి అవసరమని పీకే ఓసి ప్రాజెక్టు మేనేజర్ మాలోత్ రాముడు అన్నారు. శుక్రవారం ఓసి 2 లో డ్రిల్ ఆపరేటర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన దెబ్బుట రాఘవాచారి పదవీ విరమణ సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాత్రి బదిలీలలో పనిచేసే ఆపరేటర్లు పగలు పూర్తిస్థాయి విశ్రాంతి తీసుకోవాలని, తగిన విశ్రాంతి లేకపోతే దాని ప్రభావం రాత్రి వేళలో పడుతుందని, డ్రైవింగ్ చేస్తున్న సమయంలో తమకు తెలియకుండానే నిద్రలోకి జారుకునే అవకాశం ఉంటుందని,




ఫలితంగా ప్రమాదాలకు ఆస్కారం ఇచ్చిన వారం అవుతామని, అదేవిధంగా సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని , మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని ,విధి నిర్వహణలో సెల్ ఫోన్ దూరంగా ఉంచాలని, ఇంధనం పొదుపు చేయాలని, ప్రత్యేకించి కొత్త ఆపరేటర్లు రక్షణకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని, సీనియర్ల అనుభవాలు తెలుసుకుని పనిచేయాలని ఆయన కోరారు. అనంతరం పదవీ విరమణ కార్మికుడు రాఘవచారిని సతీ సమేతంగా సింగరేణి యాజమాన్యం, సహెూద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, శాలువా, పూల మాలలు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. సింగరేణి సంస్థకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. రాఘువాచారి విశ్రాంత జీవితం ఆనందమయం కావాలని అందరూ ఆకాంక్షించారు. కార్యక్రమం చివరలో అందరూ సామూహిక రక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ యం దండమూడి రాంబాబు, రక్షణ అధికారి ఎం లింగబాబు ,సీనియర్ పీ ఓ మొహమ్మద్ మదార్ సాహెబ్, సి రిలే ఇంచార్జ్ భూక్య భాంగ్య, గుర్తింపు సంఘం కార్యదర్శి సిహెచ్ అశోక్, ఎస్ ఓ పి సమన్వయకర్త sd నా సర్ పాషా, పెద్ద ఎత్తున అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు, చారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు

- నిమ్మ దబ్బలతో ప్రత్యేక దీపాలంకరణ



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 30(విజయం న్యూస్):** బూర్గంపాడు మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో ఏర్పాటుచేసిన శ్రీదేవి నవరాత్రి నవరాత్రుల సందర్భంగా శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. భవాని మాల ధార స్వాములు బొల్లు సాంబశివరావు స్వామి దేగల ధర్మయ్య స్వామి, జక్కం శశిశేఖర్ దుర్గా సాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పురోహితులు సత్య వ్రతా శర్మ, శ్రీనివాస శాస్త్రి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం అమ్మవారి ముందు నిమ్మదబ్బలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక దీపాలంకరణ భక్తులకు కనువిందు చేసింది. దీపాలంకరణ అనంతరం తీర్థ ప్రసాదం స్వీకరణ గావించారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి జగదీష్ ,భవనం చంద్రశేఖర్ రెడ్డి, బండ్ల కృష్ణ భక్తులు పాల్గొన్నారు.

## కూసుమంచి గంగాదేవి చెరువులో
# బీజేపీ ఆధ్వర్యంలో శుద్దీకరణ

- భూపాలపల్లి ఇంచార్జ్ సన్నే ఉదయ్ ప్రతాప్

**కూసుమంచి, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టిన రోజు సందర్భంగా దళిత మోర్చా అధ్యక్షుడు కోటమర్తి సుదర్శన్ ఆధ్వర్యంలో సేవా పక్షంలో భాగంగా చెరువు శుద్దీకరణ కార్యక్రమం కూసుమంచి గ్రామంలో గల



చెరువు దగ్గర శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ సన్నే ఉదయ ప్రతాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయ ప్రతాప్ మాట్లాడుతూ మోడీ గారి జన్మదినం సందర్భంగా చెరువులు శుభ్రం చేయడం వల్ల వాటర్ శుభ్రంగా ఉంటాయని, అందులో ఉన్న జలచరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. చెరువు శుద్ధి కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది అన్నారు. చెరువు శుభ్రంగా ఉంటే అక్కడ వాటర్ యొక్క ఓనర్లు పెరిగి రైతులకి తద్వారా భూసారం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. మంచినీళ్లు రావడం జలాచారలు కూడా మంచిగా ఉంటాయనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. చెరువు పక్కన చెట్లు నాటే కార్యక్రమం సందర్భంగా మొక్కలను నాటారు. అదే చెరువులో చేపలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జనరల్ సెక్రటరీ నల్లగట్టు ఉపేందర్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతమల వీరస్వామి, కూసుమంచి మండల జనరల్ సెక్రటరీ దామల్ల ప్రభాకర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం, కోడి వెంకన్న, నందిపాటి రవి, సోమనపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ
# పనులను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారులను కలెక్టర్ ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలని, పూర్తి నాణ్యతా ప్రమాణాలతో



కూడిన పనులు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. అర్.అండ్. బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్యాంప్రసాద్, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల
# నూతన భవనాన్ని ప్రారంభించిన..కలెక్టర్ గౌతమ్,ఎమ్మెల్యే..సండ్ర

- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ నామ,ఎమ్మెల్సీ తాత మధు,చైర్మన్ లింగాల కమల రాజు
- మండల పరిధిలో పలుగ్రామాలలో కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్,ఆసరా పింఛన్ల పంపిణీ
- అతిథులకు ఘనంగా పూలతో,బ్యాండ్ మెళాలతో,బతుకమ్మలతో మహిళలు ఘన స్వాగతం

**కల్లూరు, సెప్టెంబర్ 30(విజయం న్యూస్):** కల్లూరు మండల పరిధిలో గురువారం చిన్న కోరుకొండి,తెలగవరం,మర్లపాడు,పోచారం, వెన్నవల్లి గ్రామాలలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరావు,శాసన మండలి సభ్యులు తాత మధు,జడ్ పీ చైర్మన్ లింగాల కమలరాజు,సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య,ఖమ్మం జిల్లా కలెక్టర్ వీ.పీ. గౌతం ముఖ్య అతిథులుగా..హాజరై పలు రకాల ప్రభుత్వ పదకాల ఫలాలను ప్రజలకు అందించారు.వారికి ప్రజలు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ముఖ్యమంత్రి కెసీఆర్ సారథ్యంలో, సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర ఆధ్వర్యంలో ఆసరా నూతన పెంక్షన్లు,కళ్యాణలక్ష్మీ చెక్కు లు పంపిణీ, షాదిముభారక్ చెక్కులు పంపిణీ, ఆడపడుసులకు సొంత ఖర్చులతో చీరెలు అందించారు..జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ గ్రామం పోచవరంలో నూతనంగా 25 లక్షల రూపాయల్తో నిర్మించిన పాఠశాల ప్రహరీ గోడ,నూతన భవనాన్ని ప్రారంభహెూత్సవం చేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ!! భారతదేశంలో ఎక్కడా లేని విదంగా తెలంగా ణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో గొప్ప పథకాలు పెట్టి ప్రతీ ఒక్కరికీ కులము,మతము,అనే తేడా లేకుండా అందరికీ ఇటువంటి పథకాలు అందే విధముగా వారు చక్కటి పాలన అందిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా మర్లపాడు గ్రామంలో రూ,45 లక్షల రూపాయ లతో బీటీ రోడ్డుకు ఆయన భూమి పూజా చేశారు.పోచవరం గ్రామంలో కల్లూరు జడ్ పీ టీ సీ సభ్యులు చే నూతనంగా నిర్మించిన పాఠశాల







భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తెరాస పార్టీ అధ్య క్షులు పాలెపు రామారావు,ఎంపీపీ బీరవల్లి రఘు,జడ్ పీ టీ సీ కట్టా అజయ్ కుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొరకుప్పు ప్రసాద్,రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు పసుమర్తి చందాగ్రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు డాక్టర్ లక్కినేని రఘు, ప్రభుత్వ అధికారులు ఆర్.డీ ఓ. సూర్యానారాయణ,తహసీల్దార్ జంగం బాబ్జి ప్రసాద్,పలు శాఖల అధికారులు, మం డల సోసైటీ చేర్మెన్లు,నర్వనేని పెద్ద అంజయ్య, బోబోలు లక్ష్మణరావు, చిన్నకోరుకోండి గ్రామ సర్పంచ్ నామా రాధమ్మ, సోసైటీ చేర్మెన్ చావా వెంకటేశ్వరావు, ఎంపీటీసీ సభ్యులు ఉప్పు సుబ్బారావు,మర్సకట్ల మేరమ్మ,కంచపోగు చిట్టిబాబు,తెరాస నాయకులు మత్తి గోపాల్, తెలగవరం,మర్లపాడు,గ్రామ మహిళా సర్పం చులు కస్తాల రామాదేవి,మోదుగు యశోద, పోచవరం సర్పంచ్ నండ్రు అన్నపూర్ణ,మోదు గు సుబ్బారావు,వెన్నవల్లి సర్పంచ్ కొండపల్లి శ్రీమన్నారాయణ,పెద్దకోరుకోండి మహిళా సర్పంచ్ వేము రత్తమ్మ,నాయకులు, అభిమా నులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**ఖమ్మం:** నగరంలోని నరసింహస్వామి గుట్ట ఆలయంలో తెరాస నగర నాయకులు దేవరగట్ల వెంకటేశ్వర్లు- లీలా దంపతుల కుమారుడు జనిత్ అన్నప్రాసన వేడుక శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా తెరాస రాష్ట్ర







నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీని వాసరెడ్డి వేడుకలో పాల్గొని దంపతులకు నూతన వస్త్రాలను అందజేసి, చిన్నారిని దీవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మైనార్టీ నాయకులు షేక్ ఇమామ్ భాయ్, కొడాలి గోవిందరావు, అడ్వకేట్ ఉపేందర్, వల్లెపు ఉపేందర్ తదితర నగర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**ఆదర్శం... సావిత్రిబాయిపూలే దంపతుల జీవితం**
**- విగ్రహాలను ఆవిష్కరించిన మాజీ ఎంపీ పొంగులేటి**

గార్ల: సావిత్రిబాయిపూలే.... మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల జీవితం ఆదర్శప్రాయమని తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గార్ల మండలం పర్యటనలో భాగంగా గార్ల పట్టణంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయిపూలే దంపతుల విగ్రహాన్ని పొంగులేటి ఆవిష్కరించి మాట్లాడారు. సావిత్రిబాయి పూలే దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు స్వీకరించి ఎంతో మంది మహిళలలో చైతన్యం పురిగొల్పారన్నారు. తన భర్త మహత్మ జ్యోతిరావు పూలే అణగారిన ప్రజల కోసం పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ఇలా దంపతులు ఇద్దరూ కూడా సమాజ శ్రేయస్సు కోసం తమ జీవితాలను అంకితం చేశారన్నారు. అలాంటి దంపతులను ఆదర్శంగా తీసుకుని నేటి తరం యువత ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి తదితరులు ఉన్నారు.

**గార్లలో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి**

గార్ల: తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం గార్ల మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా గార్ల, గోపాలపురం, పినిరెడ్డిగూడెం, పుల్లూరు, మద్రిగూడెం, శేరిపురం, సీతంపేట, పెద్దకిష్ణాపురం, చిన్నక్రిష్ణాపురం, ముల్కనూరు తదితర గ్రామాలను సందర్శించారు. ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయాలను అందజేశారు. ఇటీవల వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురు వ్యక్తులను, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి ఆర్థికసాయాలను అందజేశారు. ఆపదలో అండగా ఉంటాననే భరోసాను కల్పించారు. అదేవిధంగా మండలంలోని గ్రామాల్లో పలు ప్రాంతాల్లో ఉన్న ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదాలతో పొంగులేటిని ఘనంగా సత్కారించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి తదితరులు ఉన్నారు.




# సీతారామ ప్రాజెక్టు కట్టకు భారి గండి

**అశ్వాపురం, సెప్టెంబర్ 30, (విజయం న్యూస్):** మండలంలోని అమెర్ధ గ్రామ పంచాయితీ శివారులోని జిన్నెలవాగు సమీపంలో సితరామ ప్రాజెక్టు కట్ట తెగిపోయి భారి గండి ఏర్పడింది. గండి ఏర్పడిన విషయాన్ని కొందరి రైతుల ద్వారా తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, నజీర్ షోను శుక్రవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు కట్ట తెగిపోయి, భారిగా గండి ఏర్పడటంతో పంట పోలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, దానితోపాటు అమెర్ధ గ్రామానికి గోదావరి నది వలన ప్రమాదం పొంచి ఉందని, తెగిపోయిన సీతారామ ప్రాజెక్టు కట్ట గండిని అతి త్వరగా పూడ్చాలని వారు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కు ఇట్టి విషయం తెలియపరచగా పరిష్కార మార్గం చూపుతామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే రేగా

**అశ్వాపురం, సెప్టెంబర్ 30, (విజయం న్యూస్)?:** మండలంలోని మిట్టగూడెం గ్రామంలో శుక్రవారం దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించు



కున్న ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

# బీసీ భవనానికి నిధులు మంజూరు

- రేగా కాంతారావు కృషితో మణుగూరులో బీసీ భవన నిర్మాణాని కై 50 లక్షల రూపాయల నిధులు మంజూరు
- రేగా కాంతారావుకి కృతజ్ఞతలు తెలిపిన చలకోటి పూర్ణ

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 30(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో బీసీ భవన నిర్మాణానికై రూ.50 లక్షల రూపాయల నిధులను కేటాయించిన సీఎం కేసీఅర్ కి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెరాస అధ్యక్షులు రేగా కాంతారావు కు ఈ సందర్బంగా ప్రత్యేక కృతజ్ఞతలు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వం సమాన గౌరవం కల్పిస్తుందని, అన్ని వర్గాల ప్రజలను సమానంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు టీఆరెఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అని,అందులో భాగంగానే కులవృత్తులను ప్రోత్సహించడం, అలాగే వారి ఆత్మగౌరవ భవనాలను నిర్మిస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీలకు తగిన గౌరవం సీఎం కేసీఆర్ కల్పించారు, భవిష్యత్తులో బీసీలు అందరూ టిఆర్ఎస్ ప్రభుత్వం కి అండగా నిలబడతారని,సీఎం కేసీఆర్ కి, రేగా కాంతరావుకి రుణపడి ఉంటామని పినపాక నియోజకవర్గ బీసీ ప్రజల తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు.



# పలు కుటుంబాలకు ఎంపీ నామ పరామర్శ

- ఆప్తులను కోల్పోయిన వారికి నామ భరోసా

**ఖమ్మం, సెప్టెంబర్ 30:** టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి,



పలు కుటుంబాలను పరామర్శించి,సంబంధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తొలుత గోకినేపల్లి గ్రామంలో మీగడ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను, అనంతరం గుంజులూరి ఉపేందర్, గుంజులూరి వీరమ్మను, చిరుమర్రి లో ఒరుగంటి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను నామ పరామర్శించారు. అనంతరం న్యూ లక్ష్మీపురంలో షేక్ రజబలీ కుటుంబ సభ్యులను కలుసుకొని మాట్లాడారు.ఆప్తులను కోల్పోయిన వారికి మానసిక స్థైర్యాన్ని కల్పించి, భరోసా అందించారు. అభాగ్యులకు అండగా టీఆర్ ఎస్ ప్రభుత్వం ఉంటుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని ఎంపీ నామ కుటుంబ సభ్యులకు అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపీపీ సామినేని హరిప్రసాద్ , దిశ కమిటీ సభ్యు



రాలు చింతలచెర్వు లక్ష్మీ, జడ్పీ టీసీ పసుపులేటి దుర్గ , పసుపులేటి వెంకట్, మండల పార్టీ అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ పోట్ల వెంకట ప్రసాద్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మీగడ శ్రీనివాస యాదవ్, సీతారామయ్య, ధనియాకుల వీరాస్వామి, ఎంపీటీసీ కిరణ్, చిరుమర్రి సర్పంచ్ కానుగ సుజాత, పార్టీ చిరుమర్రి గ్రామ శాఖ అధ్యక్షులు సామినేని నాగేశ్వరరావు, కార్యదర్శి గాలి శ్రీను, సీనియర్ నాయకులు ఇనుప శ్రీను, వినుకొండ రమేష్, కె. కృష్ణారావు, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు , హరీష్, కృష్ణప్రసాద్, భరత్ తదితరులుపాల్గొన్నారు.

# కల్లూరులో అభివృద్ధి పనుల పురోగతిని తనిఖీ చేసిన కలెక్టర్

- నూతన స్టేడియం పనులను త్వరగా పూర్తి చేయాలి
- పనుల నాణ్యతలో రాజీ పడోద్దని అధికారులకు సూచించిన కలెక్టర్

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** కల్లూరు మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం పర్యటించి అభివృద్ధి పనుల పురోగతిని తనిఖీ చేశారు. రూ. 64 లక్షల అంచనాలతో మన ఊరు -మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత నిచ్చి, మన ఊరు-మన బడి కార్యక్రమం రూపొందించి, అభివృద్ధి పనులు చేపత్తుతున్నట్లు తెలిపారు. పాఠశాలలో తరగతి గదులు, డైనింగ్ హాల్, టాయిలెట్స్ మరమ్మత్తులు, విద్యుత్ పనులు, ప్రహారి గోడ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు, మంచి వెలుతురు ఉండాలని, మొదటగా వెంటనే ఈ పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు.అనంతరం రూ. 3.40 కోట్లతో చేపడుతున్న నూతన స్టేడియం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడవద్దని అన్నారు. అధికారులు పనుల పురోగతిపై రోజువారీ సమీక్ష చేయాల న్నారు. ఆ కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ, డిఇఓ ఎస్. యాదయ్య, పీఆర్ ఇఇ చంద్రమౌళి, మండల ప్రత్యేక అధికారి సునీత, ఎంపిడిఓ మహాలక్ష్మి, అధికారులు తదితరులు ఉన్నారు. మన ఊరు . - మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ తల్లాడ



మండలం, రెడ్డిగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు - మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పనుల పురోగతిని తనిఖీ చేశారు. 'ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ.6 లక్షల 50 వేల అంచనాలతో మైనర్ మరమ్మతులు, టాయిలెట్స్, కరెంటు, కాంపౌండ్ వాల్ తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలలకు సెలవులు ఉన్నందున, పనులు ముమ్మరం చేసి, పాఠశాలలు తెరిచేలోగా పూర్తి అయ్యేట్లు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీల సందర్భంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహన అధికారి వి.వి. అప్పారావు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. యాదయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగశేషు, తహసీల్దార్ శ్రీలత, అధికారులు, తదితరులు వున్నారు.

# మండలంలో ఎమ్మెల్యే రేగా విస్తృత పర్యటన

**అశ్వాపురం, సెప్టెంబర్ 30, (విజయం న్యూస్):** మండలంలో ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు శుక్రవారం విస్తృతంగా పర్యటించి దళిత బంధు పథకం



ద్వారా మంజూరైన చింతిర్యాల గ్రామానికి చెందిన దైదల శివరాములు ఆటోమొబైల్ షాపును, కళ్యాణపురం గ్రామానికి చెందిన వెన్నె సంగీతరావుకు దళిత బంధు పథకం ద్వారా మంజూరైన సెంట్రింగ్ షాపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రేగ కాంతారావు మాట్లాడుతూ దళిత బంధు పథకం ద్వారా దళితులు యజమానులుగా మారడం అభినందనీయమని, దళిత కుటుంబాలలో వెలుగులు నింపేందుకు దళిత బంధు పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 10 లక్షలు అందజేసిన మహానుభావుడు సీఎం కేసీఆర్ అని, అర్హులైన లబ్ధిదారులు స్వయం ఉపాధిగా లాభసాటి యూనిట్లను ఎంపిక చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన షేక్ మోహినుద్దీన్ ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు టిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు తోకల లత ఇంటిలో తేనేటి విందుకు హాజరైనారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూది రెడ్డి సులోచన, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, పిన పాక నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, మాజీ జెడ్పిటిసి తోకలత, మాజీ ఎంపీపీ ఊస అనిల్ కుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన జడ్పీటీసీ శ్రీలత

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 30(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లోని కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టి కాలనీకి చెందిన కారం రామారావు సతీమణి యశోద రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి మృతురాలి పార్దేవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పిన బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్సం వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పోడియం నరేందర్, రమేష్, కొట్టే శీను, వెంకట నరసయ్య, వీరబాబు,రాజేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కారం యశోద మృతిపట్ల సంతాపం ప్రకటించిన విజయ్ గాంధీ

- మృతురాలి కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ-ప్రగాఢ సానుభూతిని తెలియచేసిన విజయ్ గాంధీ

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 30(విజయం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీ పరిధిలోని బంధువర్గానికి సంబంధించిన





సుపరిచితులు కారం యశోద అకాల మరణం చెందిన సందర్భంగా వారి మృతిపట్ల తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తపరుస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేసిన తెలంగాణ టీపీసీసీ సభ్యులు,నియోజకవర్గ కాంగ్రెస్ యువనేత బట్టా విజయ్ గాంధీ.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బంధువులు, గ్రామస్థులు,పెద్దలు బొర్రా భద్రయ్య,పాల్వంచ రాములు,విజయ్ గాంధీ అనుచరులు,కాంగ్రెస్ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన బూర్గంపాడు ఎస్.జె.పి.బి.ఎం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు

- హెచ్.సి.ఎల్‌లో జాబ్‌కి సెలెక్ట్ అయిన ఇద్దరు ఇంటర్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు





**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 30(విజయం న్యూస్):** ఈ నెల 23 తారీకున ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్తగూడెంయందు హెచ్.సి.ఎల్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు బూరుగడ్డ విష్ణుకుమార్,భిజ్జం విష్ణువర్ధన్ ఇద్దరు విద్యార్థులు సెలక్ట్ అయ్యారు.ఇప్పటి నుంచి హెచ్.సి.ఎల్ కంపెనీ వారే వారి యొక్క విద్యను, స్టేఫాయిడ్ ను కంపెనీ తరఫున ఇస్తు ఉద్యోగ బాధ్యతలు కూడా పూర్తిగా కంపెనీ బాధ్యత వహిస్తుంది అని కాలేజీ ప్రిన్సిపాల్ తెలియజేసారు.సెలెక్ట్ అయిన విద్యార్థులు ను ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# స్టేడియం పనులు పూర్తి చేయండి

- వైరాలో పర్యటించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం వైరా పట్టణంలో పర్యటించి పలు అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రూ.1.92 కోట్లతో కొత్తగా చేపట్టిన స్టేడియం అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆయన తెలిపారు. ఇండోర్ స్టేడియంకి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో వచ్చేలా, స్టేడియంను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రీడలను ప్రోత్సహించాలని, క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం కలుగుతుందని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి, వారిలోని ప్రతిభను వెలికితీయాలని అన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ల పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. అగ్రిమెంట్ ప్రకారం పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. కూలీలను పెంచి, నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలన్నారు.
అనంతరం షాదీఖానా నిర్మాణ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. అగ్రిమెంట్ లో పొందుపర్చిన విధంగా షాదీఖానా వాడుకలో తెచ్చే విధంగా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ పర్యటన




సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, మునిసిపల్ చైర్మన్ జైపాల్, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, మండల ప్రత్యేక అధికారి కె. సత్యనారాయణ, జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డా. బి. మాలతీ, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, మునిసిపల్ కమీషనర్ వెంకటపతిరాజు, తహసీల్దార్ అరుణ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కావూరి హనుమంతరావుని ఘనంగా సన్మానించిన శ్రామిక శక్తి యూనియన్

- కంపెనీ అభివృద్ధికి అహర్నిశలు కృషి
- బాధ్యతకు-భరోసా అంటే కావూరి
- ఐటీసీ లో కావూరి సేవలు మరువలేనివి..
- సన్మాన కార్యక్రమంలో ఉన్నతాధికారుల ప్రశంసలు..

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 30(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ పేపర్ మిల్లులో గత ముప్పై ఐదు సంవత్సరాలుగా వివిధ విభాగాల్లో విశిష్ట సేవలందించి శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన సీనియర్ కార్మికుడు కావూరి హనుమంతురావు ని శుక్రవారం నాడు ఐటీసీ-శ్రామిక శక్తి ఎంప్లాయిస్ అండ్ బదిలీస్ యూనియన్-టిఆర్ఎస్ కేవీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి వివిధ కార్మిక సంఘాల నాయకులు-కార్మికులు పెద్ద ఎత్తున హాజరై వారికి పూల బొకేలు అందించి శాలువాతో సత్కరించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పలువురు అధికారులు, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఆయన ఉంటే ఒక బాధ్యతగా,భరోసాగా వ్యహరిస్తూ..ఎంతటి రిస్క్ ఎదురైన తనదైన శైలిలో అట్టి ప్రాబ్లమ్స్‌ను అధికమించి ముందుకెళ్లే వాడని కొనియాడారు.ప్రతి ఒక్క కార్మికుడు హనుమంతరావు ను




ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.అనంతరం సానికొమ్ము శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఒక కాంట్రాక్ట్ కార్మికుడిగా ప్రస్థానం మొదలైన ప్రయాణం ఎంతో మందికి తనకు తెలిసిన పనిని పదిమందికి చెప్తూ ఒక ధైర్యాన్ని నింపాడని అన్నారు.అలాగే వారు కంపెనీ అభివృద్ధికి, యూనియన్ల అభివృద్ధి అహర్నిశలు కృషి చేశారని,వారి ఉద్యోగ విరమణ శేషజీవితం ఆనందంగా, సంతోషంగా భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి ఆశీస్సులతో హాయిగా గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హరినాథ్,రవి కుమార్,గోపాల్, దయాకర్, రామిరెడ్డి, అంతయ్య, సతీష్ యాదవ్,కొండారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికులకు పెండింగ్ ఏరియర్స్ జీతాలు చెల్లించాలి

- కార్మిక సంఘాల జెఏసి డిమాండ్


**ఖమ్మం సెప్టెంబర్ 30 (విజయం న్యూస్):** ఖమ్మం నగర పాలక సంస్థ మున్సిపల్ కార్మికులకు పెండింగ్ జీతాలు, ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఐఎఫ్ టీయు, సిఐటియు, ఎఐటియుసీ, టిఆర్ఎస్ కేవి ఐయన్ టీయుసి మున్సిపల్ కార్మిక సంఘాల జెఎసి డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మున్సిపల్ కార్మిక సంఘాల జెఎసి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐఎఫ్ టీయు మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.రామయ్య, సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు తుమ్మా విష్ణు వర్ధన్, ఎఐటియుసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ కేవి కార్మిక సంఘం ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి బుర్రి వినయ్ మాట్లాడుతూ.అతిపెద్ద పండుగ దసరాకి మున్సిపల్ కార్మిక కుటుంబాలు పస్తులు ఉంచకుండా పండుగ లోపే జీతాలు చెల్లించాలని, కొంతమంది కార్మికులకు రావాల్సిన పెండింగ్ జీతాలతో పాటు నగర పాలక సంస్థ నందు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులందరికీ పెండింగ్ ఏరియర్స్ కూడా దసరా లోపే చెల్లించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు సంవత్సరానికి రెండు సార్లు ఆరోగ్య రక్షణ పరికరాలు అందించడంలేదని విమర్శించారు. గత రెండేళ్ల క్రితం ఒక్క సారి




మొక్కుబడిగా ఒక్క సారి కార్మికులకు బట్టలు, సబ్బులు, నూనేలు, చెప్పులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. కార్మికులకు ప్రభుత్వం సంబంధిత వస్తువులు ఇవ్వమన్నా నగర పాలక సంస్థ ఎందుకీవ్వడం లేదని ప్రశ్నించారు. కార్మికుల సమస్యలు రావాల్సిన పరికరాలు పెండింగ్ ఏరియర్స్ జీతాలు చెల్లించకుంటే ఆందోళన చేపడతామని మున్సిపల్ కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్ టీయు కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.రాందాస్, సిఐటియు మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జినక శ్రీను, నాయకులు దొడ్డా నర్సింహరావు, ఎఐటియుసీ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు షేక్ హుస్సేన్,కె.మహేష్, టిఆర్ఎస్ కేవి ఖమ్మం మున్సిపల్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గణేష్.జ్యోతి, ఉపాధ్యక్షులు దాసరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల వాటా చెల్లించాలి

● ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి



మణుగూరు సెప్టెంబర్ 30 (విజయం న్యూస్): సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల వాటా చెల్లించాలని ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పర్మినెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్టు కార్మికులు కూడా పనిచేస్తున్నప్ప టికీ, సంస్థ లాభాల లో భాగస్వామ్యం అవుతున్నప్పటికీ లాభాల బోనస్ ను పర్మినెంట్ కార్మికులకు 30 శాతం ప్రకటించిన ప్రభుత్వం, యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు ప్రకటించకపోవడం దారుణం అన్నారు. ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం అని నీతులు వల్లించే యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల పట్ల ఎందుకీ వివక్ష చూపుతోందని ప్రశ్నించారు. ఒక పర్మినెంట్ కార్మికునికి ఇచ్చే వేతనంతో ఏడుగురు కాంట్రాక్టు కార్మికులను నియమించుకొని వారి శ్రమ దోచుకోవడం వలనే సింగరేణి కి లాభాలు వస్తున్నాయని అన్నారు. వారి శ్రమ దోపిడీ వలన వస్తున్న లాభాలలో వారికి లాభాల వాటా చెల్లించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వెంటనే లాభాల వాటా ప్రకటించాలని సింగరేణి యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 43వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 30(విజయం న్యూస్): బూర్గంపాడు మండలంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి "2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్



%డ%ఆర్ పరిహారం" అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు నేటికి 43వ రోజుకు చేరుకున్నాయి.ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు దేపంగి రమణయ్య ఆధ్వర్యంలో దీక్షల్లో పాల్గొన్నవారు.వంగూరి సావిత్రి, చెక్కా నరసమ్మ, మిరియాల తిరుపతమ్మ, మిరియాల శాంతమ్మ, కేసరి అంజమ్మ,చింత రజిత,కొమ్ము ముత్తమ్మ,మిరియాల వెంకటమ్మ, మారపాక ముత్తమ్మ, రహీ మున్నీసా బేగం, మిరియాల చిట్టెమ్మ, సిబటీయూ మండల కన్వీనర్ నాయకులు బర్ల తిరుపతిరావు తదితరులు. శుక్రవారం దీక్షల్లో కూర్చున్న వారికి మద్దతుగా దీక్షలో కూర్చుని,సంఘీభావం ప్రకటించిన జేఏసీ కన్వీనర్ కేవీ రమణ,ప్రధాన కార్యదర్శి దామర శ్రీను వాసరావు,దేపంగి రమణయ్య,ఇసంపల్లి వెంకటేశ్వర్లు,ఎస్.కె నయీమ్,శాంకూరి వెంకటేశ్వర్లు,పోల్కొండ ప్రభాకర్,రాయల వెంకటేశ్వర్లు,ఎస్.కె నజీరుద్దీన్,కొమ్ము పాపయ్య, వంగూరి రాజేష్, కోట వినోద్, చెక్క ఈశ్వరయ్య తదితరులు

# కట్నం కోసం వేదిస్తున్నారంటూ మహిళ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



కల్లూరు సెప్టెంబర్30 (విజయం-న్యూస్): అదనపు కట్నం కోసం భర్త, అత్తమామలు, ఆడపడుచు వేదిస్తున్నారంటూ యువతి గురువారం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. పెనుబల్లి మండలం యడ్లబంజర్ గ్రామానికి చెందిన జెగిని మౌనిక కు కల్లూరు మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిపి వలసాల విజయలక్ష్మి, నరసింహారావు కుమారుడు మణిక్రిష్ణతో 2020 జనవరి 9న వివాహం జరిగిందని, వివాహ సమయంలో 20 లక్షల రూపాయల నగదు, 4ఎకరాల వ్యవసాయ భూమిని, 3లక్షల విలువైన బంగారం ఇచ్చినప్పటికి వివాహం అయిన మూడు నెలలు తరువాత ఇంకా అదనంగా 25 లక్షలు కట్నం తీసుకురావాలని మానసికం గా, భౌతికంగా దాడి చేశారు అని,గర్భవతి అని కూడా చూడకుండా ఇనుపరాడ్ తో కొట్టి చంపేందుకు ప్రయత్నించగా!! తప్పించుకొని పుట్టింటికి వచ్చానని అదనపు కట్నం కావాల ని వేదిస్తున్న భర్త,అత్తమామలు,ఆడపడుచులు పై...చర్యలు తీసుకొని న్యాయం చేయా లంటూ వి.యం.బంజర్ పోలీస్ స్టేషన్‌లో బాధితురాలు పిర్యాదు చేసింది.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.

ఖాళీల వివరాలు

కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:

కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.



# వేగవంతంగా శ్రీ కోటమైసమ్మ దేవాలయం నిర్మాణ పనులు

కామేపల్లి సెప్టెంబర్ 30 (విజయం న్యూస్): కామేపల్లి మండలం కొత్త లింగాల సమీపంలోని శ్రీ కోట మైసమ్మ దేవాలయం పునః నిర్మాణ పనులు వేగ వంతగా సాగుతున్నాయి.శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయం ఆలయ కమిటీ చైర్మన్ మల్లం పాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యుల,దాతల సహకారంతో నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. నిర్మాణ పనుల సమయంలో భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# బతుకమ్మ సంబరాల్లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 30 (విజయం న్యూస్): తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో శుక్రవారం గర్భిణీలకు ఘనంగా శ్రీమంతాలు బతుకమ్మలు



తిరుమలాయపాలెం 30 నవతెలంగాణ పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఐసిడిఎస్ ఏ సి డిపో ఉదయ్ శ్రీ, అన్నారు పిండిప్రోలు అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించినారు గర్భిణీలకు శ్రీమంతాలు ఏర్పాటు చేశారు సిడిపిఓ మాట్లాడుతూ పిల్లలు తల్లులు గర్భిణీలు పోషక లోపం లేకుండా చూసుకోవాలన్నారు తిరుమలాయపాలెం సెక్టారు అంగన్వాడి టీచర్లు ఆయాలు ఘనంగా బతుకమ్మలు తయారుచేసి ఆటపాట తో అలరించారు ఈ కార్యక్రమంలో పిండిప్రోలు గ్రామ సర్పంచ్ రాయలనాగేశ్వరావు, ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, గ్రామ సెక్రెటరీ బాలాజీ, వార్డ్ మెంబర్ జ్యోతి, పిండిప్రోలు అంగన్వాడీ టీచర్లు కవిత, కేతమ్మ, విజయరాణి, మాధురి, తదితరులు పాల్గొన్నారు

# యువత సైబర్ నేరాలు పట్ల జాగ్రత్త వహించాలి

అశ్వాపురం సెప్టెంబర్ 30, (విజయం న్యూస్): మండలంలోని మొండికుంట గ్రామంలో అశ్వాపురం ఎస్సై సముద్రాల జితేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం యువకులకు సైబర్



నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ ఐ సముద్రాల జితేందర్ మాట్లాడుతూ ఆన్లైన్లో జరిగే మోసాల పట్ల యువకులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మీ మొబైల్ ఫోన్ కు వచ్చే మోసపూరిత లింకులను ఓపెన్ చేయవద్దని అలాగే ఓటీపీ నెంబర్లను ఇతర వ్యక్తులకు తెలుపవద్దని ప్రతి ఒక్కరూ ఆత్మ రక్షణలో భాగంగా 100 నెంబర్‌ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.